# జిల్లా ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు

## కలెక్టర్ జితేష్ వి పాటిల్




2లో...

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 1 | జనవరి | 2025 ◆ పేజీలు : 5






# వైభవంగా ప్రారంభమైన... అధ్యయనోత్సవాలు

2లో..

**మత్స్యావతారంలో దర్శనమిచ్చిన రామయ్య**

**జనవరి 8 వరకు ప్రత్యేక పూజలు**

**దశావతారాలలో దర్శనమివ్వనున్న స్వామి వారు**

**ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు**

దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రగిరి ముక్కోటి ఉత్సవాలకు సిద్ధమైంది. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో శ్రీ వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలు వైభవంగా ప్రారంభం కాగా తొలిరోజు రామయ్య మత్స్యవతారంలో భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. భద్రాద్రిలో వైకుంఠ రాముడికి జరిగే ప్రధాన ఉత్సవాలలో ఇది ఒకటి. ఈ నేపథ్యంలోనే ఈ ఉత్సవాలపై ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం.....

◆ భద్రాచలం, ప్రజాజ్యోతి

# ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలు పర్యాటకులను ఆకట్టుకునేలా కృషి చేయాలి

## ఐటీడీఏ పిఓ బి రాహుల్



**భద్రాచలం, డిసెంబర్ 31, (ప్రజాజ్యోతి ):**

ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు అందరికీ తెలిసే విధంగా రూపొందించిన గిరిజన మ్యూజియంను పర్యాటకులు సందర్శించేలా చేసి మ్యూజియం అభివృద్ధికి మీ వంతు కృషి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో ట్రైబల్ మ్యూజియం ముక్కోటి ఏకాదశి సందర్భంగా సందర్శకులు వీక్షించడానికి ప్రారంభిస్తున్నందున ట్రైబల్ కల్చర్ కు సంబంధించిన ఆదివాసి గిరిజనుల వివిధ రకాల ఆహార పదార్థాలు వంటకాలు స్నాక్స్ ఇతరత్రా తినుబండారాలు తయారు చేసే గిరిజన యువతీ యువకులు, మహిళలతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రైబల్ కల్చర్ కు సంబంధించిన మ్యూజియం అభివృద్ధి కొరకు ప్రయత్నిస్తున్నందున మ్యూజియం సందర్శనకు వచ్చే పర్యాటకులకు మంచి పౌష్టికారమైన సుచి శుభ్రత కలిగిన ఆహార పదార్థాలు అందించాలని, కల్తీ అనేది లేకుండా చూడాలని, మీరు తయారు చేసి అమ్మకాలు జరుపుకోవడానికి స్టాల్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ముడి సరుకులు మాత్రం మీరే కొనుగోలు చేసి శుభ్రమైన ఆహార పదార్థాలు తయారు చేసుకొని అమ్మకాలు జరుపుకోవాలని, స్టాల్స్ కు వచ్చే పర్యాటకుల పట్ల మర్యాద పూర్వకంగా పలకరించి సరసమైన ధరలకు మీ యొక్క తినుబండారాలు అమ్మకాలు జరుపుకోవాలని అన్నారు. మీరు తయారు చేసే

మిగతా 2లో...

# భారీగా మొక్కలు నాటాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి ):**

మంగళవారం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో ని రామవరంలో ఉన్న మాతా శిశు ఆరోగ్య కేంద్రం బయట మొక్కల ప్లాంటేషన్ చేయడానికి స్థలాన్ని కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు. మాత శిశు ఆరోగ్య కేంద్రం బయట ఉన్నటువంటి 1.5 ఎకరాల కాళీ భూములు మొక్కలు నాటాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఖాళీ ప్రదేశంలో భారీగా మొక్కలు నాటాలని అధికారులకు ఆదేశించారు. ఉన్నటువంటి ఖాళీ ప్రదేశాన్ని మూడు భాగాలుగా విభజించి ఔషధ మొక్కలు, సుందరీకరణ మొక్కలు, భారీ వృక్షాలను నాటాలని అధికారులకు సూచించారు. మాతా శిశు కేంద్రానికి వచ్చే రోగులు, ప్రజలకు నీడ నిచ్చేలా, ఆరోగ్య కేంద్రం అందంగా ఉండేలా సుందరీకరించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా వర్షం నీరు నిలవకుండా, నీరు భూమిలోకి ఇంకే విధంగా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని, రానున్న వర్షాకాలంలోపు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషంజన్ స్వామి, మున్సిపల్ డిఈ రవి కుమార్, 8,9 వార్డు కౌన్సిలర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక డంప్ సీజ్



**బూర్గంపహాడ్, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి ):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ఉప్పసాక కాలనీ సమీపంలో కిన్నెరసాని నది నుండి అక్రమంగా తరలించిన ఇసుక డంపులను రెవెన్యూ అధికారులు మంగళవారం సీజ్ చేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం_ _ _ అక్రమ డంపులు తయారు చేసి రాత్రికి రాత్రే అక్రమంగా వివిధ గ్రామాలకు తరలిస్తున్నారని, స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఇసుక డంపులను గుర్తించి సీజ్ చేసినట్టు రెవెన్యూ అధికారులు నరసింహారావు, ముత్తయ్యలు తెలిపారు. సీజ్ చేసిన డంపులలో దాదాపుగా 20 లారీల ఇసుక ఉన్నట్టు గుర్తించారు. అక్రమ ఇసుక, మట్టి రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

## ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలు పర్యాటకులను ఆకట్టుకునేలా కృషి చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)

తినుబండారాలను ఎప్పటికప్పుడు ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ చేస్తూ ఉంటారని వారు తనిఖీ చేసిన పదార్థాలను మాత్రమే అమ్మకాలు జరపాలని అన్నారు. తయారు చేసే వంటకాలు రాష్ట్ర స్థాయిలో కాక అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా టూరిస్టులకు మంచి రుచి గల ఆహార పదార్థాలు అందించడానికి అందరూ కలిసికట్టుగా ఉండి సమన్వయంతో స్టాల్స్ నడుపుకొని మ్యూజియం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడియం హరికృష్ణ, మణి కుమారి, దినేష్, గిరిజన మహిళలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి ):**

జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆంగ్ల నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. 2025 సంవత్సరంలో జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోశాలతో అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. జిల్లాలో మంచి పంటలు పండి, పారిశ్రామిక పరంగా విద్యా పరంగా, పర్యాటకంగా మంచి అభివృద్ధిని సాధించాలని కోరుకుంటున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెడుతున్న అన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందేవిధంగా కృషి చేస్తామని, అన్ని రంగాల్లో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేరాలని ఆయన ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి జిల్లా అధికారులు అందరూ కలిసి కొత్త ఉత్సాహంతో పని చేద్దామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## కేంద్ర హోం మంత్రి పదవి నుంచి అమిత్ షా ను వెంటనే తొలగించాలి

### సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు




**ములకలపల్లి, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి:**

కేంద్ర హోం మంత్రి పదవి నుంచి అమిత్ షా వెంటనే వైదొలగాలని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని సిఐటియు ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ...భారత పార్లమెంట్ లో భారత నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ని అవమానించడం అంటే దేశ ప్రజల్ని కూడా అవమానించినట్లేనని అన్నారు. అమిత్ షా వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగంపై నేడు చర్చ జరుగుతున్న సందర్భంగా భారత రాజ్యాంగాన్ని నిర్మాతను అవమానించడం సరైనది కాదని అన్నారు. రాజ్యాంగం బదులు మనువాదాన్ని బిజెపి, ఆర్ఎస్ఎస్ తీసుకొచ్చే ప్రయత్నాన్ని వెంటనే మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిటియు నాయుకులు గంటా శ్రీనివాసరావు, వరాక రుక్మధరావు, మేకల రమేష్, మారగాని గిరి, పొదిలి రాంబాబు, వెంకటేశ్వర్లు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన అధ్యయనోత్సవాలు

**భద్రాచలం, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి ):**

సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్ర మూర్తి కొలువైయున్న భద్రాచలం పుణ్య క్షేత్రంలో సీతారాముల కళ్యాణం శ్రీరామనవమి, వైకుంఠ ఏకాదశి వేడుకలు ప్రధాన ఉత్సవాలుగా చెప్పవచ్చు. ఈ నేపథ్యంలోనే సదరు ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళవారం వైభవంగా ప్రారంభమైన అధ్యయనోత్సవాలు జనవరి 8 వరకు కొనసాగనున్నాయి.



### దశావతారాలలో స్వామివారి దర్శనం

**మొదటి రోజు (డిసెంబర్ 31) మత్స్యావతారం :** శ్రీ మహావిష్ణువు ధరించిన అవతారాలలో మొదటి మత్స్యావతారం. దీనికి రెండు పురాణగాధలు ఉన్నాయి. జ్ఞాన నిధులైన బ్రహ్మ నుంచి అపహరించి సముద్రంలో దాగి ఉన్న సోమకాసురిని సంహరించడానికి మత్స్యావతారం ధరించి వేదాలను ఉద్ధరించారు. రెండోది నావలో ఉన్న వైవస్వత మనువును, సప్తరు ములను సృష్టికి అవసరమైన విత్తనాలను, ఔషధాలను జలప్రళయం నుంచి మత్స్యావతారంలో ఉన్న స్వామివారు రక్షిస్తారు. ఈ అవతారాన్ని పూజిస్తే కేతు గ్రహ దోషాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం.

**రెండోరోజు (జనవరి 1న) కూర్మావతారం:** అమృతం కోసం క్షీరసాగరాన్ని చిలుకుతున్న సమయంలో ఏ ఆధారం లేక మంధరగిరి మునిగిపోగా.. దేవతలు, రాక్షసుల ప్రార్ధన మేరకు శ్రీమన్నారాయణుడు కూర్మావతారాన్ని ధరించి మునిగిపోయిన మందర పర్వతాన్ని తన వీపున నిలుపుకొని పైకెత్తి సహాయపడ్డారు. ఈ అవతారాన్ని పూజిస్తే శని గ్రహ దోషాలు తొలగిపోతాయని పండితులు అంటున్నారు.



**మూడవ రోజు (జనవరి 2న) వరాహావతారం :** ప్రజాసృష్టి చేద్దామనుకున్న స్వయంభువు, బ్రహ్మదుల మొరవిన్న నారాయణుడు నీటిలో మునిగి ఉన్న భూమిని బయటికి తీయడానికి వరాహావతారాన్ని ధరించాడు. భూమిని తన కోరలతో పైకెత్తాడు. ఈ కార్యంలో ఆటంకం కలిగించిన లోక కంటకుడైన హిరణ్యాక్షుడు అనే రాక్షసుడడిని సంహరించి భూమిని స్వామి వారు రక్షించారు. ఈ అవతారాన్ని పూజిస్తే రాహు గ్రహదోషాలు తొలగిపోతాయని విశ్వాసం.

**నాల్గవ రోజు (జనవరి 3న) నరసింహావతారం:** తన ప్రియ భక్తుడైన ప్రహ్లాదుడిని అనేక బాధలకు గురి చేస్తున్న హిరణ్యకశిపుడు అనే రాక్షసుడిని సంహరించడానికి స్వామి వారు నరసింహావతారాన్ని ధరించారు. ఈ అవతార నిడివి స్వల్పకాలమైనా భగవంతుడి సర్వ వ్యాపకతను తెలియజేస్తుంది. భూత గ్రహ బాధలు, కుజ గ్రహ బాధలు ఉన్న వారు ఈ అవతారాన్ని పూజిస్తే విముక్తి పొందుతారని శాస్త్రం చెబుతోంది.

**ఐదవరోజు (జనవరి 4న) వామనావతారం :** దేవతల సర్వసంపదలను తన స్వాధీనం చేసుకున్న రాక్షస రాజైన బలి చక్రవర్తి దగ్గరికి శ్రీహరి వామనరూపంలో వెళ్లి మూడు అడుగులు దానంగా స్వీకరిస్తాడు. ఒక అడుగుతో భూమిని, రెండో అడుగుతో ఆకాశాన్ని, మూడో ఆడుగుని బలి తలపై మోపి త్రివిక్రముడవుతాడు. ఈ అవతారాన్ని దర్శించటం వలన గురు గ్రహ బాధలు తొలుగుతాయని వేదపండితులు చెబుతున్నారు.

**ఆరవ రోజు (జనవరి 5న) పరశురామావతారం:** శ్రీ మహావిష్ణువు జమదగ్ని అనే మహర్షికి కొడుకుగా జన్మించి పరశురాముడి (భార్గవరాముడు) గా దుష్టులైన కార్తవీర్యార్జునుని, దుర్మార్గులైన రాజులను ఇరవై ఒక్క సార్లు దండెత్తి సంహరించి ధర్మాన్ని స్థాపించాడు. శుక్ర గ్రహ బాధలున్నవారు ఈ అవతారాన్ని దర్శిస్తే తొలుగుతాయని వేదపండితులు చెబుతున్నారు.

**ఏడవ రోజు (జనవరి 6న) శ్రీరామవతారం:** దశరథుడి కుమారుడిగా శ్రీమన్నారాయణుడు ధరించిన అవతారం శ్రీరామావతారం. వ్యక్తిగత సౌఖ్యాల కన్నా ధర్మాచరణే ఉత్తమమని, ఆదే శాశ్వతమని భావించి, పరిపూర్ణ మానవుడు ఎలా ఉండాలో ఆచరించి చూపించిన ఆదర్శ పురుషుడు శ్రీరాముడు. సూర్యగ్రహ బాధలున్నవారు ఈ అవతారాన్ని దర్శిస్తే తొలుగుతాయని వేదపండితులు చెబుతున్నారు.

**ఎనిమిదవ రోజు (జనవరి 7న) శ్రీ బలరామావతారం:** శ్రీహరికి శయనమైన ఆదిశేషుని అంశతో జన్మించి, 'కృషితో నాస్తి దుర్భిక్షం" అన్న నానుడికి ప్రతీకగా నాగలిని ఆయుధంగా ధరించి శ్రీకృష్ణునికి అన్నగా నిలిచి, ఆయనకు ధర్మ స్థాపనలో సహకరించిన అవతారం శ్రీ బలరామావతారం. ఈ అవతారాన్ని దర్శించిన వారికి మాం

**తొమ్మిదవరోజు (జనవరి 8న) శ్రీకృష్ణావతారం:** దేవకీ వసుదేవలకు అష్టమ సంతానంగా జన్మించి, కురుక్షేత్ర సంగ్రామంలో ఉపనిషత్తుల సారాంశమైన భగవద్గీతను అర్జునునికి భోదించి మావన ఆదర్శాలను, దర్మాన్ని స్థాపించిన శ్రీమన్నారాయణుని పరిపూర్ణ అవతారం శ్రీకృష్ణావతారం. ఈ అవతారాన్ని దర్శిస్తే చంద్రగ్రహ తొలుగుతాయని వేదపండితులు చెబుతున్నారు.

ఇదిలా ఉండగా పదవ రోజున కల్కి అవతారాన్ని ఆలయంలో అలంకరిస్తారు అలంకారాన్ని దర్శించుకునేందుకు భక్తులకు అనుమతి ఉండదు.

**ఆన్లైన్లో ముక్కోటి టికెట్లు..**

ఉత్తర ద్వార దర్శనాన్ని వీక్షించేందుకు ప్రత్యేక సెక్టార్లను అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా సెక్టార్లను విభజించి, రూ.2 వేలు, రూ. 1000, రూ. 500, రూ. 250 టికెట్లను దేవస్థానం వెబ్ సైట్లో అందుబాటులో ఉంచారు. బుధవారం వరకు వీఐపీ సెక్టార్ లో 700 టికెట్లకు గాను 213, రూ. వెయ్యి సెక్టార్లో 300 టికెట్లకు గాను 123, రూ.500కు సంబంధించి మూడు సెక్టార్ల టికెట్లు 950కు గాను 236, రూ.250 సెక్టార్ టికెట్లు 500కు గాను 141 టికెట్లు అమ్ముడు పోయాయి. వీటితోపాటు దేవస్థానంలో జరిగే ఆర్జిత సేవలు, వసతి గదుల వివరాలను సైతం ఆన్లైన్లో అందుబాటులో ఉంచుతున్నారు.

**భక్తులు మెచ్చేలా ఏర్పాట్లు**

భద్రాద్రి దేవస్థానంలో జరగబోయే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు భక్తులు మెచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామని దేవస్థాన కార్యనిర్వాహణాధికారిని ఎల్.రామాదేవి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజాజ్యోతితో మాట్లాడుతూ.... భద్రాచలంలో ముక్కోటి ఉత్స వాలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయనున్నట్లుగా ఆమె తెలిపారు. ముక్కోటి పనులకు సంబంధించి టెండర్లు పూర్తి కాగా వాటిలో కొన్ని నడుస్తున్నాయని, మరికొన్ని ప్రారంభం కావాల్సి ఉందని, హంస వాహనం పనులను పూర్తి చేసి ట్రయల్ రన్ నిర్వహణకు ఇతర శాఖ అధికారులతో ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు స్పష్టం చేశారు.



# సిఆర్టీల నిరవదిక సమ్మెకు లంబాడి హక్కుల పోరాట సమితి సంఘీభావం



**భద్రాచలం,డిసెంబర్ 31,(ప్రజాజ్యోతి ):**

తమ న్యాయపరమైన డిమాండ్స్ కొరకు గత 12 రోజులుగా ఐటిడిఎ ముందు నిరవదిక సమ్మె చేస్తున్న సిఆర్టీలకు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ సంఘీభావం తెలిపారు .అనంతరం ఆయన మాట్లాడుతూ సిఆర్టీలకు మినిమం టైం స్కేట్ తో పాటు ఉద్యోగ భద్రతను కల్పించి ,సి.అర్.టి ల సర్వీసులను క్రమబద్ధీకరించాలని అన్నారు . అదేవిధంగా ప్రతి నెల 1వ తేదీన గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి. మహిళా సిఆర్టీలకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు వర్తింపచేయాలి.సి.ఆర్.టి అకు పి.ఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలి.61 సంవత్సరాలు నిండిన CRT లకు 20 లక్షల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను అందించాలి.సి.ఆర్.టి లకు అందరికీ హెల్త్ కార్డు సౌకర్యము కల్పించాలి .మహిళా సి.ఆర్.టీ పిల్లల సంరక్షన కోసం దేశనంతో కూడిన చైల్డ్ కేర్ లీవులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్, భాస్కర్ పవార్,సిఆర్టీల సంఘం జిల్లా అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్, మంగిలాల్ నాయక్,కోటి, బాబురావు, బుచ్చయ్య దొర ,మహిళా సి ఆర్ టి లు కమల,ధన లక్షి ,సునీత తదితరులు పాల్గొన్నారు

# అన్నదానం... మహాభాగ్యం



**కొత్తగూడెం, డిసెంబర్31.ప్రజాజ్యోతి**

అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రంగారావు గారు పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అమావాస్యను పురస్కరించుకొని అన్న సంతర్పణ చేయడం అభినందనీయమని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. సోమవారం కొత్తగూడెం చిల్డ్రన్స్ పార్క్ వద్ద అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో చేపట్టిన అన్నసంతర్పణ కార్యక్రమంలో డాక్టర్ రంగారావుతో పాటు ఆయన పాల్గొన్నారు. అన్న సంతర్పణ చేయడానికి ముందుకు వచ్చిన ప్రముఖులకు వారి కుటుంబసభ్యులకు దేవుడి ఆశీస్సులు ఉండాలని, చేస్తున్న ప్రతి పనిలో విజయం చేకూరాలని ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్తలు తాటిపల్లి శంకర్ బాబు, కొదుమూరి శ్రీనివాసరావు, కంబంపాటి రమేష్,గునపాటి ఆనంద్,జీవీ,వీరభద్రం,అచ్యుతం,రోజా,నగేష్,అనంతం, సత్యనారాయణ, ఉమా మహేశ్వరరావు, పల్లపోతు శ్రీనివాస్,సాయి,లగడపాటి. రమేష్ పలువురు పురప్రముఖులు పాల్గొన్నారు.

# చిన్నారి ప్రాణం తీసిన నీటి తొట్టి

## కన్నీరు మున్నీరు అవుతున్న తల్లిదండ్రులు





**జూలూరుపాడు, డిసెంబర్ 31(ప్రజా జ్యోతి )**

జూలూరుపాడు మండల పరిధిలోని మాచిన పేట తండాలో మంగళవారం విషాదం చోటుచేసుకుంది. లాకావత్ అశోక్ శివాని దంపతుల రెండు సంవత్సరాల కుమారుడు మంజునాథ ఆడుకుంటూ ప్రమాదవశాత్తు నీటి తోట్టిలో పడటంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నూరు అవుతున్నారు.కోతుల బెడద కారణంగా తల్లి ఇంట్లో తలుపులు వేసి వచ్చుసరికి బయట ఆడుకుంటున్న కుమారుడు ప్రమాదవశాత్తు నీటీతొట్టలో పడి నీటిలో తేలి ఆడుతుండగా తల్లి భయంతో చుట్టుపక్కల ఉన్న బంధువులను పిలిపించి బయటికి తీయించగా అప్పటికే వికటజీవిగా కనిపించాడు తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

# అన్య మతస్తుల ప్రచారాన్ని అడ్డుకోవాలి



**భద్రాచలం టౌన్, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి )**

అన్య మతస్తుల ప్రచారాన్ని అడ్డుకోవాలి అని విశ్వహిందూ పరిషత్ విశేష సంపర్క్ జిల్లా అధ్యక్షులు ఏకే నాయుడు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ఈఓకి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ భద్రాచలం ముక్కోటి అధ్యాయోత్సవాల సందర్భంగా భద్రాచల పురవీధుల్లో అంటించినటువంటి రాములవారి వాల్ పోస్టర్ల మీద కావాలనే థియేటర్ యాజమాన్యం అశ్వరావుపేట, సారపాక లో జరిగే క్రైస్తవ సభలకు సంబంధించిన పోస్టర్లు అధ్యాయోత్సవాల పోస్టర్లు మీద అంటించడం జరుగుతుంది అని కావున వారిపై తగు చర్యలు తీసుకోవాలని బజరంగ్దళ్ ఆధ్వర్యంలో రామాలయం ఈవోని కోరారు .ఈ సందర్భంగా ఆలయ ఈఓ సానుకూలంగా స్పందించిన దీనిపై పంచాయతీకి ఈఓ, భద్రాచలం పట్టణ పోలీస్ శాఖ వారికి తెలియజేస్తానని దీనిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పట్టణ కార్యదర్శి నాగేశ్వరరావు, అధ్యక్షులు తిరుపతిరావు, ఉపాధ్యక్షులు సిద్ధార్థ బజరంగ్దళ్ సంయోజిక్ దుర్గా గణేష్, పరిషత్ కార్యకర్తలు జల్లి వెంకట్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ భక్తులకు న్యూ ఇయర్ గుడ్ న్యూస్ చెప్పిన చంద్రబాబు

**ఇల్లందు, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి:**



తెలంగాణ భక్తులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు న్యూ ఇయర్ గుడ్ న్యూస్ చెప్పినట్లు తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ నాయకులు ముద్రగడ వంశీ తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో ముద్రగడ వంశీ మాట్లాడుతూ త్వరలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారుసు లేఖలకు టిటిడి అనుమతి కోసం ఏపీ సియం చంద్రబాబును టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు కలిసి ఈ అంశంపై చర్చించి అనుమతి తీసుకున్నారన్నారు. తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు విఐపి బ్రేక్ దర్శనానికి వారానికి రెండు సిఫార్సు లేఖలకు ఏపీ సీఎం చంద్రబాబు నా యుడు అంగీకరించనట్లు పేర్కొన్నారు. వారానికి 2 సిఫారుసు లేఖల చొప్పున రూ. 300 దర్శనానికి అనుమతి లభించిందని, ఈ మేరకు తెలంగాణా సిఎం రేవంత్ రెడ్డికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేఖ ద్వారా తెలిపారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంత ప్రజలపై చంద్రబాబు నాయుడుకు అమితమైన ప్రేమ ఉందని, అందుకు ఇదే నిదర్శనమని, భక్తుల ఇబ్బందులను గమనించి ఈ నిర్ణయం తీసుకున్న చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

# హమాలీల సమ్మెకి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

## జనవరి 1 నుండి సమ్మెలోకి వెళ్తున్నట్లు నోటీస్ అందజేత

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి )**

జీసిసి,సివిల్ సప్లయ్ హమాలీల వేతన ఒప్పందాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 1 నుండి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు జీసిసి జిల్లా మేనేజర్ సమ్మయ్య, భద్రాచలం మేనేజర్ జయరాజ్ కి జీసిసి హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ,సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్ ఆద్వర్యంలో భద్రాచలంలో సమ్మె నోటీసు అందించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 2024 జనవరి 1 నుండి కొత్త రేట్లు అమలు జరగాల్సిన ఒప్పందం చాలా ఆలస్యంగా పది నెలల తర్వాత గత అక్టోబర్ నెల లో జరిగిందని అన్నారు.సివిల్ సప్లయ్ , జీసీసి ఉన్నతాధికారుల సమక్షం లో రేట్ల ఒప్పందం, బోనస్ ఒప్పందం,స్వీట్ బాక్స్ ల ఒప్పందం,క్లాత్ స్తిచ్చింగ్ ఒప్పందం యూనియన్ నాయకత్వానికి,ఉన్నతాధికారులకు చర్చలు జరిగి ఒప్పందాలు జరిగాయని,ఈ ఒప్పందాల అమలులో గత 10 నెలల కాలంగా రావాల్సిన వాటన్నింటినీ ఏరియర్స్ రూపం లో ఇస్తామని కూడా అంగీకరించారని అన్నారు.స్వయాన ప్రభుత్వమే చేసిన ఒప్పందాన్ని ప్రభుత్వమే ఉల్లంగించడం ఏమిటని అయన ప్రశ్నించారు.ఈ ఒప్పందం అమలు కోసం గత మూడు నెలలుగా ప్రభుత్వానికి రాయబారాలు చేసినా ,దశల వారీగా ఆందోళనలు చేసినా ఏమాత్రం పట్టించుకోలేదని అన్నారు.ఈ నేపథ్యం లో అనివార్య మైన పరిస్థితుల్లో నిరవధిక సమ్మె లోకి కొత్త సంవత్సరం జనవరి మొదటి తేది నుండే వెళ్తున్నామని,సమ్మెకి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు.హమాలీ కార్మికుల సమ్మెకి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలొ జీసిసి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సుబ్రమణ్యం,సీఐటీయూ నాయకులు గడ్డం స్వామి,బండారు శరత్ బాబు,హమాలీ యూనియన్ నాయకులు ప్రసాద్,ఉప్పలయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన ఖాజా

**ఇల్లందు, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి:**



ఇల్లందు ప్రజలు, సింగరేణి అధికారులు, సింగరేణి కార్మికులు, అసంఘటితరంగ కార్మికులకు ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి, అల్ ఇండియా అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడు తూ ప్రశాంత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఎవరి ఇండ్లలో వారు కుటుంబసభ్యుల మధ్య వేడుకలు చేసుకోవాలని, యువత రోడ్లపై ట్రిపుల్ రైడింగ్ , ర్యాష్ డ్రైవింగ్ చేసి ప్రమాదాలకు గురై కుటుంబసభ్యులు విషాదం మిగల్చవద్దని సూచించారు. అదేవిదంగా నూతన సంవత్సరంలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరారు.

# సబ్ జైల్ ను సందర్శించిన సివిల్ జడ్జ

**ఇల్లందు, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి:**

ఇల్లందు సబ్ జైల్ ను మంగళవారం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి సందర్శించారు. పలు రికార్డులు తనిఖీ చేశారు. ఖైదీలకు మెనూ ప్రకారం సదుపాయాలు అందుతున్నాయా అని వారినే అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రత పాటించాలని, ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు ఫ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపర్డెంట్ ఎన్. చంద్రశేఖర్, హెడ్ వార్డెన్ సిహెచ్. భుజ రంగ రాజు, సబ్ జైల్ సిబ్బంది కె. శ్రీనివాస్ బి. శాంతి స్వరూప్, టి. నవీన్, లీగల్ ఎయిడ్ న్యాయవాదులు కె. ఉమామహేశ్వరరావు, కీర్తి కార్తీక్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.





## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జారే



**దమ్మపేట, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి);**

నూతన సంవత్సరం లో ప్రజలందరూ ఆ యురారోగ్యాల తో, సుఖ స ంతోషా లతో వర్ధిల్లాలని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆకాంక్షించారు.గురువారం ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఎమ్మెల్యే ఒక ప్రకటనను విడుదల చేశారు.గత సంవత్సరంలో చేదు జ్ఞాపకాలను వదిలివేసి సరికొత్త ఉత్సాహంతో వారి,వారి లక్ష్యాల దిశగా ప్రయాణం చేసి సఫలికృతులు అవ్వాలని జారే కోరారు.

## సిబ్బంది పనితీరు భేష్

### DSP అబ్దుల్ రహమాన్, సిబ్బంది ఆరోగ్యం పై వాకబు




**జూలూరుపాడు, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి)**

వార్షిక తనిఖీల్లో భాగంగా కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ మంగళవారం జూలూరుపాడు పోలీస్ స్టేషన్ నుసందర్శించారు ఈ సందర్భంగాసిబ్బందికి పరేడ్ తీసుకొని, పోలీస్ స్టేషన్ లో 2024 సంవత్సరంలోనమోదు అయినటువంటి కేసుల గురించి, కేసు సంబంధిత రికార్డులను పరిశీలించి సంతృప్తి వెలిబుచ్చారు. సిబ్బంది పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు.సిబ్బంది పనితీరు,ఆరోగ్యసమస్యలగురించిఅడిగితెలుసుకున్నారు.కేసుదర్యాప్తు వేగవంతం చేసి ముద్దాయిలకు శిక్షపడేలా కోర్టు సిబ్బంది పనిచేయాలని తెలియజేసినారు.ప్రతి ఒక్క సిబ్బందితో మాట్లాడి వారి,వారిసమస్యలగురించిఅడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సిఐ శ్రీ ఇంద్రసేనారెడ్డి , ఎస్సై బాధావత్ రవి మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ చేసిన అధికారికి సన్మానం






**ఇల్లందు, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో పని చేస్తూ ఉద్యోగ విరమణ చేస్తున్న డిజియం (సర్వే) బాలాజీ నాయుడును మంగళవారం ఏరియా జియం వీసం కృష్ణయ్య,ఇతర ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా జియం మాట్లాడుతూ బాలాజీ నాయుడు సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పనిచేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని, అంకితభావంతో పని చేసి అందరిమన్ననలు పొందారని కొనియాడారు. వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, అధికారి శ్రీనివాస్, గుర్తింపు సంఘ పిట్ కార్యదర్శి లచ్చిరాం, ప్రాతినిధ్య సంఘ పిట్ కార్యదర్శి జి. యాదగిరి, జియం కార్యాలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# టెంపరరీ టాయిలెట్ల నిర్మాణం వేగవంతం చేయండి

### – ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**భద్రాచలం, డిసెంబర్ 31, (ప్రజాజ్యోతి ):**

ముక్కోటి ఏకాదశి పర్వదినానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ముఖ్య కూడళ్ళలో భక్తులు అధికంగా బస చేసే ప్రదేశాలలో టెంపరరీ టాయిలెట్ల నిర్మాణం వేగవంతం చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం భద్రాచలంలోని కాపా రామలక్ష్మి , కరకట్ట పక్కన ఉన్న తాత్కాలికంగా నిర్మిస్తున్న మరుగుదొడ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు బస చేసే ప్రదేశాలలో నీటి సమస్య రాకుండా టాయిలెట్లు నిర్మించాలని అలాగే స్నానాలు గదులు కూడా అందుబాటులో ఉండాలని అన్నారు.గ్రామపంచాయతీ ద్వారా మంచినీటి సౌకర్యం కొరత లేకుండా చూడాలని అన్నారు. అనంతరం గోదావరి





కరకట్ట ప్రదేశాలలో వివిధ రకాల స్టాల్స్ ఏర్పాటు చేసే స్థలాన్ని పరిశీలించి

జనాలు ఎక్కువ వచ్చే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేసి గిరిజన సంప్రదాయాలకు సంబంధించిన వస్తువులు ఆహార పదార్థాలు అమ్ముకునే విధంగా చూడాలని అన్నారు. అనంతరం ఉత్తరద్వారా దర్శనం ప్రదేశాలను పరిశీలించి భక్తులు రాత్రిపూట బసజేసే ప్రదేశాలు , అధ్యయనోత్సవాలు ప్రారంభం దగ్గర నుంచి నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల గురించి దేవస్థానం ఈవో రమాదేవిని అడిగి తెలుసుకున్న అనంతరం షెడ్యూలు కులాలకు సంబంధించిన అనాధ శరణాలయాన్ని పరిశీలించి అనాధ శరణాలయం ముందు ఖాళీగా ఉన్న స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డి ఈ హరీష్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ వెంకటేశ్వర్లు, దేవస్థానం ఈఈ రవీంద్రరావు, డి ఈ వెంకటేశ్వర్లు గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు, టి ఏ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఇంటర్మీడియట్ బోర్డ్ డిప్యూటీ సెక్రటరీ

**టేకులపల్లి, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి:**

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం ఇంటర్మీడియట్ బోర్డ్ డిప్యూటీ సెక్రటరీ సిహెచ్.యాదగిరి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కళాశాలలోని అన్ని రికార్డులను పరిశీలించారు. ఇదే కాక అధ్యాపకులతో విద్యార్థులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యాపకులు విద్యార్థులతో మమేకమై పాఠ్యాంశాలు బోధించడమే కాక వారి జీవితాలలో మార్పు తెచ్చే విధంగా వారికి నైతిక విలువలను, నైపుణ్యాలను పెంపొందించే విధంగా విద్యార్థులను తయారు చేయాలని అన్నారు . విద్యార్థులు రేపటి భవిష్యత్తుకు అనుగుణంగా పోటీ ప్రపంచంలో ముందుండాలని అన్నారు. ప్రభుత్వం వనరులను సద్వినియోగపరచుకొని ఏదైనా సాధించాలనే తపనతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలనివారు కోరారు. ఈ కార్యక్రమంలో



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హెచ్.వెంకటేశ్వరరావు కళాశాల ప్రిన్సిపాల్ బి. సులోచన రాణి తో పాటు అధ్యాపకులు బసవమ్మ సత్యవతి ముంతాజ్ అలీ శంకర్రావు వేణుగోపాల్ శ్రీనివాసరావు, యాకూబ్, వరలక్ష్మి, ప్రమోద్ కుమార్, నాగేశ్వరరావు, సంజీవరెడ్డి. అధ్యాపకేతర సిబ్బంది రవి, బుల్లారావు, రమేష్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ కప్ లో ఆర్ సి సి, సూపర్ స్ట్రైకర్స్,ఘని లెవెన్ జట్ల విజయం

### నెహ్రు కప్ చారిత్రాత్మకం : డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ వరలక్ష్మి



**భద్రాచలం టౌన్, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి )**

భద్రాచలం పట్టణం లోని జూనియర్ కళాశాల క్రీడామైదానంలో తాళ్లూరి భారతీ దేవి స్మారక 29 వ నెహ్రూ కప్ క్రికెట్ పోటీలలో ఉదయం బి ఎఫ్ సి భద్రాచలం, ఆర్ సి సి పాల్వంచ జట్ల మధ్య జరిగింది. ముందుగా బ్యాటింగ్ చేసిన బిఎస్సి జట్టు 14 ఓవర్లలో 9 కోల్పోయి 92 పరుగులు చేసింది. 93 పరుగులు విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన ఆర్ సి సి పాల్వంచ జట్టు 93 పరుగులు చేసి విజయం సాధించారు. ఈ జట్టులోని వెంకీ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. మధ్యాహ్నం జరిగిన రెండో మ్యాచ్లో సూపర్ స్ట్రైకర్స్ జట్టు భీమడోలు జట్టుపై విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన సూపర్ స్ట్రైకర్స్ జట్టు 14 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 136 పరుగులు సాధించారు. ఈ జట్టులోని సాయి



చంద్ 46 బంతుల్లో 70 పరుగులు, భరత్ 31 పరుగులు సాధించారు. భీమడోలు జట్టు 6 వికెట్లు కోల్పోయి 80 పరుగులు చేసి పరాజయం పాలయ్యారు. సాయంత్రం జరిగిన మూడో మ్యాచ్లో గని లెవెన్ హైదరాబాద్ జట్టు, చింతూరు లెవెన్ జట్ల మధ్య జరిగింది. ముందుగా బ్యాటింగ్ చేసిన గని లెవెన్ జట్టు 14 ఓవర్లలో 149 పరుగులు చేశారు. ఈ జట్టులోని జి.ఎస్.కె 37, శ్రీనాథ్ 36 పరుగులు సాధించారు.150 పరుగుల విజయలక్ష్యం తో బ్యాటింగ్ ప్రారంభించిన చింతూరు జట్టు కేవలం 109 పరుగులు చేసి ఓటమి పాలయ్యారు.మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికైన సాయి కృష్ణారెడ్డికి డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ శ్రీమతి వరలక్ష్మి, సాయిరాం, వి.రాజశేఖర్, హర్షిణి, వి చంద్రశేఖర్, డాక్టర్ వాసవి లు ట్రోఫీని అందించారు. ఈ కార్యక్రమంలోని తోటమల్ల బాలయోగి, అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, ఉపాధ్యక్షులు గుమ్మలూరి శ్రీనివాస్, సెక్రటరీ సలీం, కోశాధికారి కుంచాల సదానందం, కమిటీ సభ్యులు పూనెం ప్రదీప్ కుమార్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

## కోడిపందేల స్థావరం పై దాడి

**దమ్మపేట, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి );**

మండల పరిధిలోని రామచంద్రాపురం, వడ్లగూడెం గ్రామశివారులో కోడిపందేల స్థావరం పై దాడిచేసి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. ఈ క్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ 5,300 నగదు, ఐదు ద్విచక్రవాహనాలు, నాలుగు కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నామని, ఈ రెండు ప్రదేశాల దాడులలో నలుగురిని అదుపులో తీసుకోనగా, మరో ఏడుగురు పరారీలో ఉన్నారని అన్నారు. ఈ క్రమంలో నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ వాతావరణాన్ని జూదశాలలు, ఏదైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే పాల్పడితే ఉపేక్షించేది లేదని, నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షిస్తానని ఎస్ఐ హెచ్చరికలు జారీ చేశారు.

# పాల్వంచ మున్సిపల్ కార్మికులకు అల్పాహారం పంపిణీ

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి ):**



భద్రాద్రికొత్తగూడెంజిల్లాలక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామానికి చెందిన ఆకిరెడ్డి శ్రీనివాసరావు (రేగళ్ల శ్రీను) మాతృమూర్తి రాజమ్మ జ్ఞాపకార్థం సందర్భంగామంగళవారం 187మం దికి అల్పాహారం ఏర్పాటు చేయగా పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజా త కార్మికులకు అల్పాహారం, అందిం చారు. పాల్వంచ మండలం యానం బైలు గ్రామానికి చెందిన బుడగం నాగే శ్వరరావు అరటిపళ్ళు అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సుజాత మాట్లాడుతూ.. సేవా దృక్ప థంతో ఏర్పాటు చేసిన అల్పాహారకార్య క్రమం ఎంతో పుణ్యమని ఇలాంటి సేవా దృక్పథం మరికొంతమందికి ఆదర్శంగా నిలుస్తుందని ఈ కార్య క్రమం ఏర్పాటు చేసిన ఆకి రెడ్డి శ్రీనివా సరావు ను అభినందించారు. ఈ కార్య క్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ రావు, కనగాల అనంతరములు, బుడగం నాగేశ్వరరావు, నల్లెల వాసు, పారిపత్తి వెంకటేశ్వర్లు, కోళ్ల మోహన్ రావు, బోశెట్టి సాంబయ్య, కతోజు నాగేంద్ర, తాజుద్దీన్ లక్ష్మీదేవిపల్లి మాజీ ఉపసర్పంచ్ రాజశేఖర్, జైనుల్ల బుద్ధిన్, గాదేపల్లి వీరభద్రం, యడ్లపల్లి శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




**భద్రాచలం టౌన్ డిసెంబర్ 31(ప్రజాజ్యోతి )**

ప్రెస్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో కొత్త సంవత్సరం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బివి రమణారెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవ త్సరానికి శుభాకాంక్షలు తెలుపుతూ కేకులు కట్ చేసి అనంతరం సభ్యులందరూ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ డైరీ స్వీట్ బాక్స్ ఇచ్చి సెలబ్రే షన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బివి రమణారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై వార్త పత్రికలు ప్రజలకు ప్రభుత్వనికి వారధి గా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు గిరిప్రసాద్, కోడూరు సత్యనా రాయణ, పోకల శ్రీనివాసరావు, కుప్పాల నాగరాజు, సత్యానంద్, ఎర్రం శెట్టి కృష్ణ, దిలీప్, బందు కిరణ్, భూక్యా రంజిత్ నాయక్, సభ్యులందరూ పాల్గొన్నారు

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యకు పరిష్కారం చూపండి: చాంద్ పాషా

### విద్యార్థులు, చదువుల పై నీలి నీడ

**జూలూరుపాడు, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి )**



రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులు న్యాయమై న డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, వారితో చర్చలు జరిపి వారి సమ్మెను విరమింపజేయాలని ఏఐవైఎఫ్ జూలూరుపాడు మండల కార్యదర్శి చాంద్ పాషా, ప్రభుత్వాన్ని ఒక ప్రకటన లో కోరా రు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎన్నికల ముందు సమగ్ర శిక్ష ఉద్యోగు లకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంచార్జిలచే తాత్కాలిక బోధన, కేజీబీవీల పర్యవేక్షణల వల్ల విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని, కేజీబీవీల పై అవగాహన లేని వారిని ఇంచార్జిలుగా నియమి స్తే విద్యార్థులు అన్ని విధాలుగా నష్టపోతారని ఆయన అన్నారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని వెంటనే స్పందించి విద్యార్థులు రోడ్లు ఎక్కకుండా చూసుకో వాలన్నారు.. అలాగే సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరి ష్కరించి, వారిని రెగ్యులరైజ్ చేయాలని, వారిని విద్యా శా ఖలో విలీనం చేసి, అన్ని బెనిఫిట్స్ అందేలా చూడాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిదేన ని, ప్రజాపాలనలో నూతన ప్రభు త్వం పై తిరుగుబాటు జరగకుండా చూసుకోవాలని హితవు పలి కారు.. విద్యార్థులు ఇబ్బందులు పడితే మాత్రం సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెలో కలిసి పాల్గొని వారి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# పదవి విరమణ పొందిన యాళ్ల పుల్లయ్యకు ఘన సన్మానం

**కొత్తగూడెం సింగరేణి / డిసెంబర్ 31, (ప్రజాజ్యోతి ):**



సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో జనరల్ మజ్దూర్ గా విధులు నిర్వహిస్తూ 37 సంవత్సరాలు సుదీర్ఘంగా సింగరేణి సంస్థలో పని చేసి ది.31/12/2024 మంగళవారం రోజున పదవి విరమణ పొందుతున్న యాళ్ల.పుల్లయ్య,కు, భార్య, ఇద్దరు పిల్లలకు ఏరియా వర్క్ షాప్ లో వర్క్ షాప్ హెచ్.ఓ.డి, టి. శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లో 33 కెవి లైన్ టవర్స్ ఎక్కి పనిచేయడంలో దిట్ట, ట్రాన్స్ఫార్మర్స్, పి.టిలు, సీ,టీలు, పాత వాటి ప్లేస్ లో కొత్తవి ఏర్పాటు చేయడంలో వారి నైపుణ్యం, కనుపరుస్తూ శ్రద్ధవహించి, ప్రొడక్షన్ ప్రోడక్టివిటీ లో సహాయా సహకారలు అంది ఇవ్వడంలో వారు సిద్ధహస్తులు, రిటైర్మెంట్ అనంతరం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యలతో, కుటుంబ సభ్యులతో సుఖంగా ఉండాలని ఈ సందర్భంగా తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, వర్క్ షాప్ ఇంజనీర్స్ టి.అనిల్, ఏ.ఉపేందర్ బాబు, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, ఏఐ టీయూసీ ఫిట్ కార్యదర్శి మధు కృష్ణ, సూపర్వైజర్స్, వై రవి, బి.వెంకట్రాం, యు.రమేష్ బాబు, నాగ మోహన్, భానుచందర్, కృష్ణ, యాకుబుద్దీన్, జూనియర్ అసిస్టెంట్ జాన్ కెనడి, ఎం అశోక్, సంఘవిర. ఐమంత్స్, కాసర్ల మోహన్రమేష్, బెల్లంకొండ, నరసింహారావు, తహెర్ అలీ బేగ్, పవన్ కుమార్, కృష్ణ, శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్, జివిఎల్, డి సమ్మయ్య, పులి కుమార్ స్వామి, వెంకటస్వామి, రాజ్ కుమార్, ఎస్ మహేశ్వర రావు, గోగ్గిళ్ళ శ్రీనివాస్, సుందర్ రాజ్, పద్మావతి, వాసంతిక, ఉమా స్పందన, అఖిల్, శ్రీనివాస్, ఉమా, శ్రీకాంత్, మిత్రులు శ్రేయోభి లాషులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఏరియా డిస్పెన్సరీ సమస్యలు తీర్చాలి : హెచ్ఎంఎస్

**కొత్తగూడెం సింగరేణి / డిసెంబర్ 31, (ప్రజాజ్యోతి ):**



కొత్తగూడెం ఏరియా డిస్పెన్సరీలో నైట్ షిఫ్టలలో కూడా వార్డ్ అసిస్టెంట్లను నియమించాలని, ఏరియాలో ఉన్న కార్మికుల కుటుంబాల సంక్షేమం గురించి చొరవ చూపాలని కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యల గురించి వివరిస్తూ కొత్తగా వచ్చిన సమస్యలు తీర్చా లని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు కోరారు. సానుకూలంగా స్పందించి కృతజ్ఞ సమస్యలు తీరుస్తామని వాటి అమలు ప్రత్యేక మార్గదర్శకాలు సూచిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ రియాజ్ అహ్మద్, హెచ్ఎంఎస్ ఏరియా బ్రాంచ్ సెక్రటరీ ఆసిఫ్, సి ఎస్ పి సెక్రటరీ పూర్ణచందర్, శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ సారయ్య, సెక్రెటరీ అనిల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన కోరం సురేందర్



**టేకులపల్లి, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి:**

మండలంలోని కుంటల గ్రామ పంచాయతీలోని సీసీ రోడ్డు అభివృద్ధి పనుల ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ పూజ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో సిసి రోడ్డు పను లకు నిధులు మంజూరు చేసేవిధంగా కృషి చేశారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలోని పల్లెటూరులు పట్టణానికి ఏమా త్రము తీసుకొని విధంగా తీర్చిదిద్దాలని ఒక లక్ష్యంతో ప్రజా పాలన ప్రభుత్వం లో పల్లెటూర్లోని రోడ్లన్నీ సీసీ రోడ్లమయంగా అభివృద్ధి దిశలో పయనిస్తుందని వారు అన్నారు. రోడ్లే కాదు ప్రజలకు అవసరమైనటువంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందిస్తామని వారు తెలిపారు. ఎవరేమనుకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం అంటే అభివృద్ధి కేంద్ర పని చేస్తామని, గిరిజన, బడుగు బల హీన వర్గాలకు అనునిత్యం అందుబాటులో, ఆపదలో ఉన్న వారిని ఆదుకునే దిశగా పయనిస్తామని, అవసరమైనటువంటి సాయం చేస్తామని వారు తెలి పారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఇది గణేష్, పోషాలు, సర్దార్, రాజేష్, శివాజీ, సుదీప్, భద్రం, వెంకన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప సభ



**ఇల్లందు, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి:**

ఐఎన్టియుసి అనుబంధ హమాలీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం దేశ మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ సంతాప సభ నిర్వహించారు. ఈ సంద ర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్ మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ విధేయుడని, యోగ్యత కలిగిన వాడని, ఆర్థిక సంస్కర్త అని, కాంగ్రెస్ పార్టీ కోసం సోనియా గాంధీ మాట దాటకుండా కష్టపడి పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి జాఫర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, నాయకులు ఐజాక్, జీవి. భద్రం, గణేష్, నందకిషోర్, శ్రీను, వచ్చా వెంకన్న, ఎల్. కృష్ణ, ఇమామ్, మహబూబ్, శ్రీని వాస్, పందిర్ల వెంకన్న, కమల్, గిరి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరాలపై పోలీసుల దాడి

**ములకలపల్లి, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి:**



కోడిపందాల స్థావరాలపై మంగళవారం ములకలపల్లి పోలీసులు దాడి చేసి కోడిపం దాలు ఆడుతున్న 8 మంది పందెం రాయుళ్ల పై కేసు నమోదు చేశారు. స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్ తెలిపిన వివ రాల ప్రకారం మండలంలోని గుట్టగూడెం శివారులో కోడిపం దాలు ఆడుతున్నారనే సమా చారం మేరకు దాడి చేసి, కోడిపందాలు ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి మూడు వేల రూపాయల నగదు, రెండు సెల్ ఫోన్లు, నాలుగు కోడి పుంజులు స్వాధీనం చేసుకుని సదరు వ్యక్తు లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.